ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 217 | పేజీలు: 5 | వెల: రూ.3/- | శనివారం 14 నవంబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

తెలంగాణకు పెట్టుబడులు ఆహ్వానించడమే

భారత్ సమిట్ లక్ష్యం : సీఎం రేవంత్



"ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేపట్టినా వ్యతిరేకిస్తున్నారు. మోదీ ఏది చేసినా కరెక్టే, రాహుల్‌గాంధీ ఏది చేసినా తప్ప అనేలా వ్యవహరిస్తున్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్లను వ్యతిరేకించారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. గిగ్ వర్కర్ల పాలసీని రేపటి నుంచి అమలు చేయాలని నిర్ణయం. గిగ్ వర్కర్ల సమక్షంలో పాలసీ అంకితం చేయాలని రాహుల్‌ను ఆహ్వానించాం. రాహుల్‌గాంధీ భారత్ సమిట్ ముగింపు సందేశం ఇస్తారు"

- రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి

హైదరాబాద్, నవంబర్ 13 (ప్రభాత ఉదయం)

తెలంగాణ ప్రత్యేకతలు, అనుకూలతలను ప్రపంచానికి చాటేందుకు భారత్ సమిట్ నిర్వహిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. గ్లోబల్ సమిట్ కంటే ముందు భారత్ సమిట్ నిర్వహించినట్లు తెలిపారు. బెంగళూరు, చెన్నై, దిల్లీలో సన్నాహక కార్యక్రమం నిర్వహించామని గుర్తుచేశారు. త్వరలో ముంబయి, అహ్మదాబాద్‌లోనూ సన్నాహక కార్యక్రమాలు ఉంటాయన్నారు. సమిట్‌కు దాదాపు 70 దేశాల నుంచి 1000 మంది ప్రతినిధులు వచ్చారని ముఖ్యమంత్రి వెల్లడించారు. కొంతమంది ప్రతినిధులను చివరి నిమిషంలో బీజేపీ ప్రభుత్వం అడ్డుకుందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కొందరు ఎయిర్‌పోర్టుకు వచ్చాక కూడా వెనక్కి వెళ్లాల్సి వచ్చిందన్నారు.

వారికి ఎందుకు కోపమో అర్థం కావడం లేదు

తెలంగాణకు పెట్టుబడులు ఆహ్వానించడమే భారత్ సమిట్ లక్ష్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వాతావరణ మార్పులు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులపై సమిట్‌లో చర్చిస్తున్నామని వివరించారు. తెలంగాణ, హైదరాబాద్‌ను చూపించడం ద్వారా నమ్మకం కలిగించాలని ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. భారత్ సమిట్‌పై కిషన్‌రెడ్డి, రాంచందర్‌రావు, కేసీఆర్‌కు ఎందుకు కోపమో అర్థం కావట్లేదని సీఎం అన్నారు. భారత్ సమిట్‌ను విపక్షాలు గుడ్డిగా వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు.

తెలంగాణ విధానాల వివరణ, ప్రజాస్వామ్య విలువలు కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని పెంపొందించే చర్చల ద్వారా సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నామన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వెల్లడించారు.



ఆటో కార్మికులకు
ప్రభుత్వం గుడ్‌న్యూస్

వారికోసం ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇళ్లు

హైదరాబాద్, నవంబర్ 13 (ప్రభాత ఉదయం)

ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తమ ప్రాధాన్యత అంశంగా ఇప్పటికే ప్రకటన చేసింది. ఇందులో భాగంగా అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని చెబుతోంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించారు. ఇతర జిల్లాలతోపాటు హైదరాబాద్‌లోనూ ప్రభుత్వం ఇళ్లను నిర్మిస్తోంది. అయితే ఇందిరమ్మ టవర్లుగా నిర్మాణం చేపడుతోంది. లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేస్తోంది.

ఆటో కార్మికులకు శుభవార్త

తాజా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే అనేక వర్గాలను దృష్టిలో పెట్టుకొని ఇళ్ల నిర్మాణం చేపడుతున్న రేవంత్‌రెడ్డి సర్కార్, హైదరాబాద్ కోర్ అర్బన్ పరిధిలో ఆటో కార్మికులకు ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇళ్ల టవర్లు నిర్మించాలని నిర్ణయం తీసుకుంది. నగర పరిధిలో నాలుగు చోట్ల నిర్మాణాలు చేపట్టాలని భావిస్తోంది.

రూ.220 కోట్ల రూపాయలతో

క్యూర్ పరిధిలో నాలుగు ప్రాంతాల్లో రూ.220 కోట్లతో ఆటోనగర్ కాలనీలు నిర్మించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బండ్లగూడ, గంధంగూడ, పేట్‌బషీర్ బాద్, జల్‌పల్లి లక్ష్మీగూడలో హౌసింగ్ బోర్డ్ ఆధ్వర్యంలో ఆటోనగర్ కాలనీలను నిర్మాణం చేయనున్నారు. ఒక్కో ప్రాంతంలో 500 చొప్పున 2 వేల ఎల్ఐజీ (అల్పాదాయ వర్గాలు) ఫ్లాట్లను నిర్మిస్తారు. ఇప్పటికే క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఎల్ఐజీ పేరుతో టవర్లను ప్రభుత్వం నిర్మిస్తోంది. ఆ పథకం విధివిధానాలు, అర్హతలు, కేటాయింపు విధానం ..మిగతా 2లో



బెంగళూరులో నమ్మ మెట్రో పింక్ లైన్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

బెంగళూరు నవంబర్ 13 (ప్రభాత ఉదయం)

బెంగళూరు వాసులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మెట్రో పింక్ లైన్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. కాలేన అగ్రహార నుంచి తావరెకెరె వరకు దాదాపు 3 వేల 470 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ మార్గాన్ని ప్రధాని జాతికి అంకితం చేశారు. కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో కలిసి జెండా ఊపి ఈ మెట్రో సేవలను ప్రధాని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక గవర్నర్ సుధా యాదవ్, ఎంపీ తేజస్వీ సూర్య, మంత్రి కేబీ గౌడ తదితరులు పాల్గొన్నారు. ప్రధాని మోదీ స్వయంగా టికెట్ కొనుగోలు చేసి, డీకే శివకుమార్‌తో కలసి మెట్రో రైలులో ప్రయాణించారు.

ఘోర రోడ్డు ప్రమాదం.. ట్రావెలర్, ట్రక్కు ఢీ- 23 మంది మృతి



న్యూఢిల్లీ, నవంబర్ 13 (ప్రభాత ఉదయం)

అసోంలోని కజిరంగా నేషనల్ పార్క్ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 23 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. కోహోరా రేంజ్‌లోని హతికులి టీ ఎస్టేట్ దగ్గర ఉన్న రంగాజన్ వద్ద 715వ జాతీయ రహదారిపై ప్రయాణికులతో వెళ్తున్న మినీ బస్సు, కంటైనర్ ట్రక్కు ఎదురెదురుగా ఢీకొన్నాయి. బోకాఖాత్ నుంచి నాగావ్ వెళ్తున్న మినీ బస్సు పార్క్ సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు మినీ బస్సు నుజ్జునుజ్జయ్యింది. దీంతో చాలా మంది ప్రయాణికులు అందులో చిక్కుకుని మరణించారు. మృతుల్లో ఇద్దరు మహిళలతో పాటు కళాశాల నుంచి తిరిగి వస్తున్న పలువురు విద్యార్థులు కూడా ఉన్నట్లు అధికారులు ధ్రువీకరించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స కోసం కోహోరా మోడల్ ఆసుపత్రికి తరలించారు. బాధితుల్లో చాలామంది కళాశాల విద్యార్థులని, వారు తరగతులు ముగించుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. మినీ బస్సు జోర్హాట్ నుంచి నాగావ్ వైపు వెళ్తుండగా, కంటైనర్ ట్రక్కు అప్పర్ అస్సాం వైపు వెళ్తోందని పేర్కొన్నారు. అయితే, బస్సులో ఎంతమంది ప్రయాణిస్తున్నారనేది కచ్చితంగా తెలియకపోయి నప్పటికీ, సుమారు 35 మందికి పైగా ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం.



తెలంగాణ జైళ్ల శాఖకు ఆరు ప్రతిష్ఠాత్మక ఐఎస్ఓ సర్టిఫికెట్లు

హైదరాబాద్, నవంబర్ 13 (ప్రభాత ఉదయం)

తెలంగాణ కారాగారాలు, సంస్కరణ సేవల విభాగం దేశంలోనే మునుపెన్నడూ లేని విధంగా అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. చర్లపల్లి సెంట్రల్ జైలుతో పాటు చంచల్‌గూడలోని స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కరెక్షనల్ అడ్మినిస్ట్రేషన్ (ఎxజూ) సంస్థలు మొత్తం 6 ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ ఐఎస్ఓ (xూూ) సర్టిఫికెట్లను సాధించాయి. భారత జైళ్ల చరిత్రలోనే ఒక రాష్ట్ర కారాగారాల శాఖకు ఒకేసారి ఇన్ని ఐఎస్ఓ గుర్తింపులు లభించడం ఇదే తొలిసారి అని డెక్కన్ క్రానికల్ తన కథనంలో పేర్కొంది.

ప్రతి కుటుంబానికి
జీవిత బీమా భద్రత

దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం.

కుల, మత, వర్గ, వర్ణ, లింగ, ఆదాయ భేదాలు లేకుండా అన్ని కుటుంబాలకు వర్తింపు.

నవంబర్ 19న రాష్ట్రవ్యాప్తంగా పథకం ప్రారంభం.

గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

నవంబర్ 14 నుంచి విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.

అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పథకం అమలులో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క



గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 13 (ప్రభాత ఉదయం)

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ..మిగతా 2లో



హైదరాబాద్ సీపీగా బాధ్యతలు స్వీకరించిన మహేశ్ భగవత్

శాంతిభద్రతలు, మహిళా భద్రత, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యమని వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 13 (ప్రభాత ఉదయం)

హైదరాబాద్ నగర నూతన పోలీస్ కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి మహేశ్ భగవత్ బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ కమిషనరేట్ లోని తన ఛాంబర్ లో సంబంధిత ఫైళ్లపై సంతకాలు చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. బాధ్యతల స్వీకరణ అనంతరం నూతన సీపీ మహేశ్ భగవత్ మీడియాతో మాట్లాడుతూ తమ ప్రాధాన్యతలను స్పష్టం చేశారు. "హైదరాబాద్‌లో శాంతి భద్రతలు, మహిళా భద్రత, ట్రాఫిక్ వంటివి కీలక అంశాలు. ప్రతి ఏటా 1.80 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారు. అందుకే ఈ అంశాలకు మేము ప్రాధాన్యమిస్తాం. మరోవైపు భూమి విలువ పెరగడం వల్ల భూ తగాదాల్లో దాడులు జరుగుతున్నాయి. వీటిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.

నిర్మాణ రంగంలోనూ శుద్ధి జలాల వినియోగానికి శ్రీకారం





ఎంఎంసీ పరిధిలో తొలిసారిగా నిర్మాణ పనులకు ఎస్టీపీ శుద్ధి జలాలు

గ్రీన్ వాటర్ ట్యాంకర్లను ప్రారంభించిన ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి

స్వచ్ఛందంగా ముందుకొచ్చిన తొలి నిర్మాణ సంస్థ వాసవి గ్రూప్

మూడు ఎస్టీపీల నుంచి రోజుకు 56 లక్షల లీటర్ల శుద్ధి జలాలు అందుబాటులోకి

నిర్మాణ పనులకు తాగునీరు, భూగర్భ జలాలకు బదులుగా శుద్ధి జలాలనే వినియోగించాలి

హైదరాబాద్, నవంబర్ 13(ప్రభాత ఉదయం)

హైదరాబాద్ మహానగరంలో తాగునీటి సంరక్షణ, శుద్ధి జలాల పునర్వినియోగాన్ని ప్రోత్సహించేందుకు జలమండలి చేపట్టిన డయల్-ఎ-గ్రీన్ ట్యాంకర్ కార్యక్రమం నిర్మాణ రంగానికి విస్తరించింది. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) పరిధిలో తొలిసారిగా నిర్మాణ పనులకు ఎస్టీపీల్లో తృతీయ దశలో శుద్ధి చేసిన నీటిని వినియోగించే కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. వాసవి ఆనంద నిలయం నిర్మాణ ప్రాంగణంలో ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి గ్రీన్ వాటర్ ట్యాంకర్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుద్ధి జలాలను వినియోగించేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చిన తొలి నిర్మాణ సంస్థగా వాసవి గ్రూప్ నిలిచింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాబోయే వేసవిలో నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని నిర్మాణ పనులకు తాగునీరు, భూగర్భ జలాలకు బదులుగా టెర్షియరీ శుద్ధి జలాలను వినియోగించాలని సూచించారు. అన్ని నిర్మాణ సంస్థలు ఈ నిబంధనలను పాటించేలా చర్యలు చేపట్టాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ముందుకొచ్చిన వాసవి గ్రూప్‌ను అభినందించారు. జలమండలి మల్కాజిగిరి రీజియన్ ఈడీ ఎస్. పంకజ మాట్లాడుతూ.. నిర్మాణ ప్రాంగణాల్లో కాంక్రీట్ క్యూరింగ్, దుమ్ము నియంత్రణ, శుభ్రపరిచే పనులకు మాత్రమే శుద్ధి జలాలను వినియోగించాలని సూచించారు. శుద్ధి జలాల వినియోగాన్ని పర్యవేక్షించేందుకు ఎంఎంసీ ఏసీపీలు, జలమండలి డీజీఎంలతో సంయుక్త బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

మూడు ఎస్టీపీల నుంచి 56 లక్షల లీటర్లు:

ఎంఎంసీ పరిధిలోని సరూర్‌నగర్ (2.50 ఎంఎల్‌డీ), పటేల్ చెరువు (2.50 ఎంఎల్‌డీ), సఫిల్‌గూడ (0.60 ఎంఎల్‌డీ) ఎస్టీపీల నుంచి రోజుకు మొత్తం 5.60 ఎంఎల్‌డీ (56 లక్షల లీటర్లు) టెర్షియరీ శుద్ధి జలాలు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ నీటిని జలమండలి ఉచితంగా అందిస్తుందని, వినియోగదారులు రవాణా ఖర్చులు మాత్రమే భరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నిర్మాణ సంస్థలు తమ సొంత ట్యాంకర్లను గ్రీన్ వాటర్ ట్యాంకర్లుగా నమోదు చేసుకోవచ్చని, లేదంటే డయల్-ఎ-గ్రీన్ ట్యాంకర్ ద్వారా బుక్ చేసుకోవచ్చని తెలిపారు. వివరాలకు 155313 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఈడీ పంకజ, డైరెక్టర్ బి. నారాయణ, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహతో, ఎంఎంసీ, జలమండలి అధికారులు, వాసవి గ్రూప్ ప్రతినిధులు పాల్గొన్నారు.



బడగంపేట్ మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

కార్మికులకు ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలి

బడగంపేట్ , నవంబర్ 13(ప్రభాత ఉదయం)

జిహెచ్ఎంసిబడగంపేట్ సర్కిల్ పరిధిలో మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ , కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం మద్దిలేటి ఆధ్వర్యంలో బడగంపేట్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో శానిటేషన్ ఏ.ఈ.ఈ గంగ ప్రసాద్ ను కలిసి వినతిపత్రం అందజేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి హాజరైనారు ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... మున్సిపల్ కార్మికులకు ఈఎస్ఐ కార్డు లేకపోవడంతోటి కార్మికులు ప్రైవేట్ ఆస్పత్రిలో వేల రూపాయలు ఖర్చుపెట్టి వైద్యం చూపెట్టు కోవల్సి వస్తుందన్నారు. మున్సిపల్ కార్మికులకు ప్రొఫెషన్ టాక్స్ కార్మికులకు ఒక్కొక్కరికి 200 రూపాయలు వేతనంలో కట్ చేయకూడదని 7 మంది కార్మికుల గ్రూపుకు మాత్రమే రెండు వందల రూపాయలు కట్ చేయాలన్నారు. కార్మికులపై పని భారాన్ని ఒత్తిడి లను తగ్గించి కార్మికులను కొత్తగా విధుల్లోకి తీసుకోవాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ సర్కులర్ నెంబర్: 1906/జిహెచ్/డీ1/+ఎవీజ/2026-256 తేదీ: 19.06.2026 నాడు కార్మికులకు 15 క్యాజువల్, 8 పండుగ సెలవులు అమలు పరుస్తామని జోనల్ డిప్యూటీ కమిషనర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది సర్కిల్ పరిధిలో కార్మికులకు అమలు చేయాలని కోరడం జరిగింది. చేయాలన్నారు. కార్మికులకు చలి తీవ్రంగా ఉన్నందున ఉదయం 6 గంటలకు హాజరు వేసుకున్న తర్వాతనే విధులు నిర్వహించే విధంగా చూడాలని 5 గంటలకే హాజరు వేసుకొని పని చేయాలని ఒత్తిడి తీసుక వస్తున్నారని అన్నారు. మున్సిపల్ కార్మికులకు జిహెచ్ఎంసి ఐడి కార్డులు అదేవిధంగా పనిముట్లు ఇవ్వాలని ఏఈఈ ని కోరారు. శానిటేషన్ ఏఈఈ గంగా ప్రసాద్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి ఏఐటియుసి మండల ప్రధాన కార్యదర్శి వెల్లంకి లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత

మొదటి పేజీ తరువాయి...

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో కలిసి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం విధివిధానాలు, అమలు, నమోదు ప్రక్రియ,అవగాహన కార్యక్రమాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఉప ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో గద్వాల ఐడీఓసి కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పలువురు జిల్లా అధికారులతో కలిసిపాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా, జీవిత బీమా భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని, ఇందుకు సంబంధించి రాష్ట్ర బడ్జెట్‌లో కూడా ప్రకటించినట్లు తెలిపారు. దేశంలో ఇప్పటివరకు ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ఆదాయంతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. తెలంగాణలోని ప్రతి కుటుంబం ఈ పథకానికి అర్హులేనని, అర్హులైన కుటుంబాలన్నింటినీ పథకం పరిధిలోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పటివరకు అమలులో ఉన్న వివిధ బీమా పథకాలు కొన్ని వర్గాలకు, కొన్ని శాఖలకు మాత్రమే పరిమితమయ్యాయని, అందుకు భిన్నంగా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించేలా ఈ పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. దురదృష్టవశాత్తు కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులకు గురికాకుండా భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని వివరించారు. నవంబర్ 19న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి లాంఛనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్లు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.

ప్రతి కుటుంబం వివరాలను నమోదు చేయాలి.

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే ద్వారా సేకరించిన కుటుంబాల వివరాలు, పౌరసరఫరాల శాఖ వద్ద అందుబాటులో ఉన్న రేషన్ కార్డుల సమాచారాన్ని ఆధారంగా చేసుకొని నమోదు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. రేషన్ కార్డులు లేని కుటుంబాల వివరాలను కూడా సర్వే సమాచారం ఆధారంగా పరిశీలించి, పథకం పరిధిలోకి తీసుకురావాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ శాఖ, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాలు, వార్డులు, డివిజన్లలో అవసరానికి అనుగుణంగా ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసి, కుటుంబాలన్నీ తమ వివరాలను సులభంగా నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. నమోదు కేంద్రాల్లో సంబంధిత అధికారులు అందుబాటులో ఉండి, కుటుంబాల వివరాలను పరిశీలించి బీమా దరఖాస్తులను నమోదు చేయాలని తెలిపారు. నమోదు కేంద్రాల వివరాలు, తేదీలు, సమయాలను ప్రజలకు ముందుగానే తెలియజేయాలని సూచించారు.

నామినీల ఎంపికపై కుటుంబాలకు స్పష్టమైన అవగాహన కల్పించాలి

బీమా పథకంలో నామినీల ఎంపికకు సంబంధించి కుటుంబాలకు పూర్తి స్వేచ్ఛ కల్పించినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. బీమా మొత్తానికి ఒకరిని నామినీగా ఎంపిక చేసుకునే అవకాశం ఉండటంతో పాటు, ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసుకొని తమకు నచ్చిన విధంగా బీమా మొత్తాన్ని పంపిణీ చేసుకునే అవకాశం కల్పించినట్లు వివరించారు. దరఖాస్తులను పూర్తి చేసిన అనంతరం కుటుంబ సభ్యులకు అందులోని వివరాలను పూర్తిగా చదివి వినిపించి, వారికి అర్థమయ్యేలా వివరించిన తర్వాతే సంతకాలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తాము ఏ పథకం కోసం సంతకం చేస్తున్నారో, ఎవరిని నామినీలుగా ఎంపిక చేసుకున్నారో ప్రతి కుటుంబానికి స్పష్టంగా తెలియాలని ఆదేశించారు.

ప్రతి ఇంటికీ పథకం సమాచారం చేరాలి

.నవంబర్ 14 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రామాలు, పట్టణాలు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలోని వార్డుల్లో ప్రతి కుటుంబానికి పథకం సమాచారం చేరేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించు కోవాలన్నారు. మీడియా ద్వారా పథకం లక్ష్యాలు, ప్రయోజనాలు, నమోదు విధానం, నామినీల ఎంపిక తదితర అంశాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. నవంబర్ 17, 18 తేదీల్లో గ్రామాలు, పట్టణాల్లో పథకం అమలుకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు ముందస్తుగా తెలియజేయాలన్నారు. అవసరమైన ప్రచార సామగ్రిని అందుబాటులో ఉంచి, ప్రతి కుటుంబానికి పథకంపై పూర్తి అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.

పథకం అమలులో అత్యంత జాగ్రత్త వహించాలి

దేశంలోనే తొలిసారిగా ఇటువంటి పథకాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అత్యంత జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రతిష్ఠాత్మక పథకాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు అధికార యంత్రాంగం పూర్తి నిబద్ధతతో పనిచేయాలన్నారు. పథకం విధివిధానాలు, నమోదు ప్రక్రియ, అమలును రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు క్షుణ్ణంగా పర్యవేక్షిస్తారని తెలిపారు. నవంబర్ 19 నుంచి తదుపరి 15 నుంచి 20 రోజుల వ్యవధిలో నమోదు ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. పథకం విధివిధానాలకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత శాఖల ద్వారా నివృత్తి చేసుకొని, అమలులో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఈ పథకంలో 18-59 ఏళ్ల వయసు ఉన్న వాళ్ళందరూ అర్హులని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులందరూ పూర్తి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఓ ముషాహిదా బేగం, సిపిఓ పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

గద్వాల టౌన్ ఎస్సై ఈశ్వరయ్య

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 13(ప్రభాత ఉదయం):

డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని గద్వాల టౌన్ ఎస్సై ఈశ్వరయ్య సూచించారు. పాలమూరు విశ్వవిద్యాలయం గద్వాల ప్రభుత్వ పీజీ కేంద్రంలో శుక్రవారం ఎన్ఎస్ఎస్, పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ డాక్టర్ చవ్వా వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్సై ఈశ్వరయ్య, సైబర్ క్రైమ్ అధికారి రఫీ మాట్లాడుతూ గుర్తుతెలియని లింకులు తెరవొద్దని, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు ఎవరికీ చెప్పొద్దని సూచించారు. ఆన్‌లైన్ ఉద్యోగాలు, డిజిటల్ అరెస్టు, ఫిషింగ్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబరుకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వంగూరి గణేష్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



పత్తి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

170 ఎకరాల్లో ఎండిన పత్తి పంట

క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 13(ప్రభాత ఉదయం):

గట్టు మండలంలోని మిట్టదొడ్డి గ్రామంలో పంటపొలాలను శుక్రవారం పాలెం వ్యవసాయ శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు. రైతు విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ పి. ఆర్చన ఆధ్వర్యంలో పత్తి, కంది, మిరప, అలసంద పంటలను పరిశీలించారు. గ్రామ పరిధిలో 170 ఎకరాల్లో పత్తి పూర్తిగా ఎండిపోయినట్లు గుర్తించారు. కంది, మిరప, అలసంద పంటలకు సోకిన తెగుళ్లు, పురుగుల నివారణకు తగిన సూచనలు చేశారు. రైతులకు సమగ్ర పంట యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాలెం వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు కె. మమత, జి. మాధురి, మండల వ్యవసాయ అధికారి హనుమంత్‌రెడ్డి, ఏఈఓ రాహుల్ పాల్గొన్నారు. సుమారు 20 మంది రైతులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్

మొదటి పేజీ తరువాయి...

ఆటోనగర్ కాలనీలకు వర్తిస్తుందని జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు జిల్లాలోనూ ఇందిరమ్మ టవర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించింది. నిజామాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్, హనుమకొండలో నిర్మించాలనే నిర్ణయం తీసుకుంది. హౌసింగ్ బోర్డు, అల్పాదాయ కుటుంబాల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. డిసెంబర్ 5 వరకు మీ సేవ ద్వారా రూ.10 వేల డిపాజిట్ చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని హౌసింగ్ బోర్డు ప్రకటించింది. హౌసింగ్ బోర్డు భూముల్లో రూ.204 కోట్లతో 2,400 ఎల్ఐజీ ఫ్లాట్లను ప్రభుత్వం నిర్మించనుంది.



ప్రజా కవి కాళోజీ సేవలు చిరస్మరణీయం

ప్రిన్సిపల్ డాక్టర్ షేక్ కలందర్ భాషా

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 13(ప్రభాత ఉదయం):

ప్రజాకవి కాళోజీ నారాయణరావు వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారంగద్వాలలోని మహారాణి ఆదిలక్ష్మీ దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోప్రిన్సిపల్ డాక్టర్ షేక్ కలందర్ భాషా ఆధ్వర్యంలో కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాహిత్యానికి, సమాజానికి కాళోజీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. విద్యార్థులు ఆయన రచనలు, ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సామాజిక స్పృహతో ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రమోహన్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ రాధిక, తెలుగు విభాగాధిపతి నాగభూషణం, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం.. ట్రావెలర్, ట్రక్కు ఢీ- 23 మంది మృతి

మొదటి పేజీ తరువాయి...

అందుతోందని చెప్పారు. క్షతగాత్రులను కోహోరా మోడల్ ఆసుపత్రికి తరలించామని, తీవ్రంగా గాయపడిన వారిని బొకాఖాట్, గోలాఘాట్‌లోని ఆసుపత్రులకు, జోర్హాట్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు. పార్క్ సమీపంలో ఉన్న వేగ నియంత్రణ నిబంధనలను ఉల్లంఘిస్తూ మినీ బస్సు అతివేగంగా వెళ్లడం వల్లే డ్రైవర్ నియంత్రణ కోల్పోయి ట్రక్కును ఢీకొట్టినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. మరోవైపు సమాచారం అందుకున్న వెంటనే గోలాఘాట్ ఎస్పీ స్వప్ననీల్ డెకా, స్థానిక ఎమ్మెల్యే, అస్సాం పంచాయతీరాజ్ శాఖ మంత్రి అతుల్ బోరా ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. తొమ్మిది అంబులెన్సుల ద్వారా క్షతగాత్రులను కోహోరా మోడల్ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉన్న 20 మందిని మెరుగైన వైద్యం కోసం బొకాఖాట్, గోలాఘాట్ సివిల్ ఆసుపత్రులతో పాటు జోర్హాట్ మెడికల్ కాలేజీకి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని, వారి ఆచూకీని గుర్తించే పనిలో ఉన్నామని గోలాఘాట్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ తెలిపారు. రాత్రి సమయంలోనే గోలాఘాట్‌లోని షహీద్ కుశాల్ కోన్వార్ సివిల్ ఆసుపత్రిలో ప్రత్యేక లైట్లు ఏర్పాటు చేసి మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించనున్నట్లు అదనపు జిల్లా కమిషనర్ జింటూ బోరా వెల్లడించారు. ఘటనాస్థలంలోనే 15 మంది ప్రాణాలు కోల్పోగా, ఆసుపత్రికి తరలించేలోపే మరికొందరు మరణించినట్లు పోలీసులు వెల్లడించారు. మృతుల సంఖ్యపై ఇంకా స్పష్టమైన సమాచారం రాలేదు. నిబంధనలను ఉల్లంఘించి పార్క్ సమీపంలో బస్సు అతి వేగంతో వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలోనే డ్రైవర్ నియంత్రణ కోల్పోయి ట్రక్కును ఢీకొట్టి ఉంటాడని భావిస్తున్నారు. మరోవైపు ఈ దుర్ఘటనపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

బాధిత మహిళకు బాసటగా నిలచిన నారీ మణులు

బయటకు వచ్చి తనకు జరిగిన అన్యాయాన్ని తెలిపిన మహిళకు మేమున్నామని అండగా నిలచిన సహోద్యోగులు



ఓ మహిళ ఫిర్యాదు చేస్తే రశీదు కూడా ఇవ్వరా.. అంటు పోలీసులను ప్రశ్నిస్తున్న టాసా ప్రధాన కార్యదర్శి గా ఉన్న డాక్టర్ సల్లా సౌజన్య


మహిళా అసిస్టెంట్ ప్రొఫెసర్ తేజ శ్రీ కి మద్దతు గా నిలచిన ప్రొఫెసర్ త్రివేణి


తోటి మహిళకు జరిగిన అన్యాయం పై తెగించి పోరాడుతున్న జగిత్యాల వ్యవసాయ కళాశాల పరిపాలనాధికారి కె సునీత


మహిళా అసిస్టెంట్ ప్రొఫెసర్ తేజ శ్రీ కి మద్దతుగా ధైర్యంగా నిలబడ్డ వర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ టెక్నికల్ కార్యదర్శి సులోచన


బాధిత మహిళా అసిస్టెంట్ ప్రొఫెసర్ తేజ శ్రీ కి మద్దతుగా నిలచిన సహచర మహిళా ఉద్యోగులు

బుద్వేల్, నవంబరు 13 (ప్రభాత ఉదయం)

వ్యవసాయ విశ్వవిద్యాలయం లో పనిచేస్తున్న మహిళా అసిస్టెంట్ ప్రొఫెసర్ తేజ శ్రీ తనను వర్సిటీ వైస్ ఛాన్సలర్ వాట్సాప్ ద్వారా అసభ్య పదజాలం తో ఇబ్బంది పెట్టాడని ఆరోపిస్తూ బయటకు వచ్చింది. ఆమెకు జరిగిన అన్యాయం గురించి తెలుసుకున్న వర్సిటీ లో పనిచేస్తున్న కొందరు మహిళలు ఏడు రోజులుగా ఆమెతో పాటే ఉండి అండగా నిలిచారు. పోలీసుల అరెస్ట్ లను లెక్కచేయకుండా మహిళా అసిస్టెంట్ ప్రొఫెసర్ కు న్యాయం చేయాలని పట్టు బడుతున్నారు. వైస్ ఛాన్సలర్ ఓ మహిళ ను కించపరిచే విధంగా మాట్లాడినందుకు బాధ్యతల నుంచి తప్పుకొని విచారణ లో పాల్గొనాలని ధైర్యంగా కోరుతున్నారు. తర్వాత పరిస్థితులు ఏమైనా పర్వాలేదు... మహిళ కు అండగా ఉంటామంటూ ఆమె పక్షాన నిలబడి పోరాడుతున్నారు. వారిని బట్టి విశ్వవిద్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులు ప్రేరణ పొంది మేము సైతం అంటు ముందుకు వస్తున్నారు.

మహిళకు మహిళే శత్రువు అనే నానుడిని దూరం చేస్తూ.....

మహిళకు మహిళే శత్రువు అనే నానుడిని దూరం చేస్తూ అన్యాయం జరిగిందంటూ చెబుతున్న మహిళ పక్షాన అండగా నిలబడి పోరాడుతున్నారు. పోలీసులను ప్రశ్నిస్తూ... అన్యాయం చేసిన వ్యక్తికి శిక్ష పడాలని డిమాండ్ చేస్తూ ముందుకు కదులుతున్నారు. తప్పొప్పులు ఏమైనా పర్వాలేదు కానీ.....సాటి మహిళకు మద్దతు తెలుపుతున్న వారికి "సలామ్" చేస్తున్నారు చాలామంది. వారే ప్రొఫెసర్ త్రివేణి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సల్లా సౌజన్య, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె సునీత, నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ టెక్నికల్ కార్యదర్శి సులోచన లు.

ఆరోపణలు ఎదుర్కొంటున్న వైస్ చాన్సలర్‌ను సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలి : విశారధన్ మహారాజ్

రాజేంద్రనగర్, నవంబరు 18 (ప్రభాత ఉదయం) :

వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మహిళా అసిస్టెంట్ ప్రొఫెసర్ తేజశ్రీ కి న్యాయం జరుగాలంటే ఆరోపణలు ఎదుర్కొంటున్న వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ను తక్షణమే విధుల నుంచి తప్పించి సస్పెండ్ చేయడంతో పాటు చట్టప్రకారం అరెస్ట్ చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మన్ డాక్టర్ విశారధన్ మహారాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో తేజశ్రీ కి మద్దతుగా కొనసాగుతున్న నిరసన లో పాల్గొన్న వారికి ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాధితురాలు స్వయంగా బయటకు వచ్చి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో వెంటనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. విచారణ నిష్పక్షపాతంగా సాగేందుకు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారి అధికారాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ, మహిళా కమిషన్ విచారణ కు పూర్తిగా సహకరించాలన్నారు. బాధితురాలు తేజశ్రీ కి తగిన


తేజ శ్రీ కి మద్దతుగా మాట్లాడుతున్న డాక్టర్ విశారదన్ మహారాజ్

రక్షణ కల్పించడంతో పాటు విశ్వవిద్యాలయం మరెవరైన ఇలాంటి వేదింపులకు గురి అయి ఉంటే వారు ధైర్యంగా ముందుకు వచ్చేందుకు అవసరమైన భరోసా కల్పించాలన్నారు. పిర్యాదు చేసేందుకు వచ్చిన ప్రొఫెసర్లు. విద్యార్థులు, బాధితురాలుకు సంఘీభావం తెలిపిన వారి పట్ల పోలీసులు వ్యహరించిన తీరు ను ఆయన తప్పు పట్టారు. బాధితురాలుకు న్యాయం చేయాల్సిన సమయంలో నిరసన చేస్తున్న వారిని ఇబ్బందికి గురి చేయడం సరికాదన్నారు. విశ్వవిద్యాలయంలో మహిళా ఉద్యోగులు, విద్యార్థులకు భద్రత కల్పించి ఇలాంటి సంఘటన లు పునరావృతం కాకుండ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డాక్టర్ విశారధన్ మహారాజ్ డిమాండ్ చేశారు. తనకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన బాధిత మహిళ ప్రొఫెసర్ కు పోలీసులు కనీసం రశీదు కూడా ఇవ్వకుండ దురుసుగా ప్రవరించడంపై మండి పడ్డాడు. వైస్ చాన్సలర్ ను తక్షణమే సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం కావాలని శాంతియుతంగా పోరాడుతున్న మహిళను వేధించడం, విద్యార్థులను నిర్బందించడం, గేటు వద్ద రోజుకొకరు కాపాలా కాయడం ఏ చట్టంలో ఉన్నదో తెలుపాలన్నారు. వర్శిటీ మహిళా ప్రొఫెసర్ ఆత్మగౌరవం కోసం రోడెక్కితే వారం రోజులైన పట్టించుకోకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బాదిత అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మద్దతుగా

శాంతియుతంగా నిరసన చేపట్టడం నేరమా?


ప్రతి రోజు అరెస్టు చేస్తున్నారెందుకు ?

వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ను విచారణ పూర్తయ్యే వరకు సస్పెండ్ చేయాలి


తెలంగాణ అగ్రికల్చర్ సైంటిస్ట్ అసోసియేషన్ (టా సా) అధ్యక్షులు డాక్టర్ కె పవన్ చంద్రా రెడ్డి ని అరెస్ట్ చేస్తున్న పోలీసులు


టాసా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సల్లా సౌజన్య ను అరెస్ట్ చేసిన పోలీసులు


వర్సిటీలో పీ హెచ్ డీ స్కాలర్‌గా ఉన్న రాజ్ కుమార్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు


వర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి జి పరమేశ్ ను అరెస్ట్ చేసి కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్ కు తీసుకు వెళ్తున్న పోలీసులు

రాజేంద్రనగర్, నవంబరు 13 (ప్రభాత ఉదయం)

బాధిత మహిళా అసిస్టెంట్ ప్రొఫెసర్ తేజశ్రీ కి న్యాయం చేయాలని కోరుతు వర్శిటీ లో శుక్రవారం తరగతులను బహిష్కరించి విద్యార్థులు స్వచ్ఛందంగా ఆందోళన లో పాల్గొనడంతో క్యాంపస్ లో ఉద్రిక్తత నెలకొంది. ప్రభుత్వం విచారణ కమిటీ ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఆ కమిటీ పై తమకు నమ్మకం ఉందని, న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామని చెబుతున్న విద్యార్థులను, ప్రొఫెసర్లను పోలీసులు నిర్భందించడంపై బాదిత అసిస్టెంట్ ప్రొఫెసర్ కు మద్దతు తెలుపుతున్న వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తొమ్మిది మంది ని పోలీసులు అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. తమకు ఎ లాంటి ధర్నా కార్యక్రమం లేదని, సెమినార్లు పరిశోధన పనులు, తరగతులకు హాజరు కావాల్సి ఉందని, కనీసం అల్పాహారం తీసుకుని విభాగాలకు వెళ్లే సమయంలోనే పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారని పీహెచ్ డీ విద్యార్థి, విద్యార్థి నాయకులు రాజ్ కుమార్ ఆవేధన వ్యక్తం చేశారు. తమ విద్యాకార్యక్రమాలకు ఆటంకం కలిగించడం ఎంత వరకు సమంజమని ప్రశ్నించారు. మరో వైపు మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారధ వ్యవహరించిన తీరుపైన నిరసన చేస్తున్న వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బాదితురాలు ను విచారించే క్రమంలో ఆమెనే తప్పు చేసిన వ్యక్తి గా నిలబెట్టేలా వ్యహరించారని ఆరోపించారు. తేజశ్రీ చేసిన ఫిర్యాదు లోని అంశాలను పరిగణలోకి తీసుకోకుండ ఆమెను ఫోన్ ఎందుకు ఎత్తిందనే కోణంలో ప్రశ్నించడం బాధిత మహిళను మానసికంగా కృంగదీసే చర్యగా అభివర్ణించారు. మహిళా కమిషన్ బాధితులకు అండగా నిలవాల్సింది పోయి వారిని ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న తమను పోలీసులు అరెస్ట్ చేయడం బాధాకరమన్నారు. వైస్ చాన్సలర్ బాదిత అసిస్టెంట్ ప్రొఫెసర్ పై ఇచ్చిన ఫిర్యాదు తో వెంటనే ఎఫ్ఐ ఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రొఫెసర్లు డిమాండ్ చేశారు. మహిళా కమిషన్ ముందుగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జానయ్య ను పిలిచి మాట్లాడి, ఆ తర్వాత బాధితురాలును పిలిచి ప్రశ్నలు అడగడం ఎంత వరకు కరెక్టు అన్నారు. ముందుగా బాధితురాలును పిలవకుండ అభియోగం పడిన వైస్ చాన్సలర్ ను పిలవడం ఎక్కడి న్యాయం అంటు మహిళా ప్రొఫెసర్ డాక్టర్ సల్లా సౌజన్య ఆవేధన వ్యక్తం చేశారు. మహిళా కమిషన్ లో భాదితురాలు తేజశ్రీకి న్యాయం జరగదన్నారు. మహిళా కమిషన్ చైర్పర్సన్ చేసిన వాఖ్యలు, వ్యవహరిం చిన తీరును తీవ్రంగా ఖండిస్తు చట్టాలను వ్యక్తిగత సంభందాలతో అనుగుణంగా ఉపయోగిం చకూడదన్నారు. విద్యార్థులు స్వచ్ఛందంగా తరగతులను బహిష్కరించి బయటకు వచ్చారని, వారిపై ఒత్తిడి తీసుకురావడం తగదని పేర్కొన్నారు. విచారణ కమిటీ నిష్పక్షపాతంగా పనిచేసి బాధితురాలుకు న్యాయం చేయాలన్నారు. విశ్వ విద్యాలయంలో విద్యా వాతావరణానికి భంగం కలిగించకుండ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

శాంతియుతంగా నిరసనలు చేపడుతుంటే అరెస్టులెందుకు : జి పరమేశ్

ఒక మహిళ అసిస్టెంట్ ప్రొఫెసర్ తనకు అన్యాయం జరిగిందని బయటకు వచ్చి చెబుతున్నందుకు ఆమెకు వర్సిటీలో ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులు , పీ హెచ్ స్కాలర్లు మద్దతు పలుకుతుంటే వారిని ప్రతిరోజు పోలీసులు అరెస్టు చేసి కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్ కు తరలించి తిరిగి విడిచిపెడుతున్నారని ఇదెక్కడి న్యాయమని నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి జి పరమేష్ ప్రశ్నించారు. వైస్ ఛాన్సలర్ పదవిలో ఉన్నందునే ఆయన ఒత్తిడితోనే ఇదంతా జరుగుతుందన్నారు. ప్రభుత్వం వేసిన విచారణ కమిటీ చేసే విచారణ పూర్తయ్యే వరకు వైస్ ఛాన్సలర్ తన పదవికి రాజీనామా చేసి స్వచ్ఛందంగా వైదొలగాలన్నారు . విచారణ అనంతరం ఆయన తప్పేమీ లేదని తేలితే ఆయన కు రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలుకుతామని తెలిపారు. అంతవరకు వైస్ ఛాన్సలర్ రాజ్యాంగం పై నమ్మకం ఉంచి తన పదవి నుంచి తప్పుకోవాలన్నారు.


కిరణ్ తేజ - తేజస్విని నిశ్చితార్థ వేడుక లో పాల్గొన్న ఇరువురి కుటుంబ సభ్యులు

ఘనంగా కిరణ్ తేజ-తేజస్విని నిశ్చితార్థ వేడుక

బుద్వేల్, నవంబరు 13 (ప్రభాత ఉదయం)

రాజేంద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ మాజీ ప్రధాన కార్యదర్శి రెవరెండ్ మనోహరం కుమారుడు కిరణ్ తేజ నిశ్చితార్థం శుక్రవారం తేజస్విని తో ఘనంగా జరిగింది. సికింద్రాబాద్ లోని సెయింట్ థామస్ ఎస్ పీ జీ చర్చ్ లో జరిగిన నిశ్చితార్థ వేడుకలో బిషప్ మోజెస్ కుమార్ పాల్గొని నిశ్చితార్థం జరిపించారు. కిరణ్ తేజ, తేజస్విని కుటుంబ సభ్యుల తో పాటు అనేక మంది దైవజనులు, బంధువులు, స్నేహితులు ఈ వేడుకలో పాల్గొన్నారు.


ఉంగరాలు మార్చుకుంటున్న కిరణ్ తేజ - తేజస్విని లు. నిశ్చితార్థం జరిపిస్తున్న బిషప్ మోజేస్ కుమార్


గుంతలమయమైన రోడ్డు పై బైఠాయించిన ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ హేమ సుదర్శన్ జిల్లోజు

జలాల్ బాబానగర్ రోడ్డు ను వెంటనే వేయాలి : హేమ సుదర్శన్ జిల్లోజు

రాజేంద్రనగర్, నవంబరు 13 (ప్రభాత ఉదయం)

అత్తాపూర్ పిల్లర్ నెంబర్ 162 సమీపంలోని క్రోమా షో రూమ్ పక్క నుంచి జలాల్ బాబా నగర్ వరకు గల రోడ్డు ను అత్తాపూర్ సర్కిల్ అధికారులు వెం టనే వేయాలని, అనేక మార్లు ఈ రోడ్డు వేయిస్తామని హామీలు ఇచ్చిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్పందించి రోడ్డు వేసేటట్లు చూడాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ హేమ సుదర్శన్ జిల్లోజు డిమాండ్ చేశారు. శుక్రవారం మద్యాహ్నం ఆమె స్థానికులు, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులతో కలసి గుంతలమయంగా ఉన్న జలాల్ బాబానగర్ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. 40 సంవత్సరాలుగా ఈ రోడ్డును వివిధ కారణాల చేత వేయడం లేదన్నారు. ప్రజలు నివసిస్తున్న ప్రాంతంలో రోడ్డు వేయరా.. అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో రోడ్డు వేస్తామని చెబుతున్న పాలకులు ఆ తర్వాత పట్టించుకోవడం లేదన్నారు. రెం డు కిలోమీటర్ల దూరం ఉన్న జలాల్ బాబా నగర్ రోడ్డు ను వెంటనే వేయాలన్నారు. బస్తీ లో ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలన్నారు. వీధి దీపాలు ఏర్పాటు చేసి జలాల్ బాబానగర్ బస్తీ ప్రజలకు భద్రత కల్పించాలన్నారు. ఈ సమస్యపై అధికారులు తక్షణమే స్పందించాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఉప కోశాధికారి జావీద్ షరీఫ్, కిసాన్ వింగ్ అధ్యక్షులు నీరటి ఆంజనేయులు, మైలార్దేవుపల్లి డివిజన్ ఇంచార్జి డాక్టర్ మీర్జా బేగ్, రాష్ట్ర నాయకులు బాబులాల్ పవార్, తేజ చార్య, అస్మత్ తో పాటు స్థానికులు పాల్గొన్నారు


వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య కు మద్దతు గా మాట్లాడుతున్న నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం శ్రీనివాస్ యాదవ్

ప్రభుత్వం వేసిన కమిటీ నివేధిక వచ్చే వరకు అందరు సంయమనం పాటించాలి


ఉద్యోగ సంఘం నాయకుడు ఎం శ్రీనివాస్ యాదవ్

రాజేంద్రనగర్, నవంబరు 13 (ప్రభాత ఉదయం)


విశ్వవిద్యాలయానికి చెడ్డ పేరు తీసుకురావద్దని, సీనియర్ సిటిజన్ గా ఉన్న వైస్ చాన్సలర్ ను ఇబ్బంది పెట్టవద్దని వర్శిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియా తో మాట్లాడారు. మహిళా అసిస్టెంట్ ప్రొఫెసర్ వైస్ చాన్సలర్ పై చేసిన ఆరోపణలపై ప్రభుత్వం ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీ ని వేశారని, ఆ కమిటీ 15 రోజులలోగా విచారణ చేపట్టి నివేధిక ఇవ్వాలని కోరిందని గుర్తు చేశారు. ఆ 15 రోజులు అందరు ఓపిక పట్టాలని విజ్ఞప్తి చేశారు. అనవసర నిరసన లతో విద్యార్థులకు ఇబ్బందులు పెట్టవద్దన్నారు. వర్శిటీ పేరు ప్రతిష్టలను దిగజార్చవద్దని సూచించారు. గతం లో ఏదైన సంఘటన జరిగితే వర్శిటీ లో విచారణ జరిపి చర్యలు తీసుకునే వారని, ఇప్పుడు డీజీపీ నుం చి పై స్థాయి నుంచి ఫిర్యాదు చేస్తు వచ్చారన్నారు. దీని వెనుక కొందరు మాజీ అధికారులు, 65 సం వత్సరాల వయో పరిమితిని పెంచాలని కోరుకుంటున్న వారు చేస్తున్న కుట్రగా బావించాల్సి వస్తుం దన్నారు. దీనిపై సంయమనం పాటించాల్సిన అవసరం ఉందన్నారు. బదిలీ అయిన వారు ఒక చోట చేరి వర్శిటీ ని బద్నాం చేయాలని చూస్తున్నారన్నారు.

వైభవంగా మాజీ సర్పంచ్ గృహప్రవేశ వేడుకలు


హాజరై నూతన గృహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి...



నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాను హన్మంతు నాయుడు...



నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న జర్నలిస్టులు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 13 (ప్రభాత ఉదయం)

కేటిదొడ్డి మండలం వెంకటాపురం గ్రామ మాజీ సర్పంచ్ ఆంజనేయులు నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశ వేడుకలు శుక్రవారం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ప్రముఖుల సమక్షంలో వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గద్వాల మున్సిపల్ చైర్‌పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహులు, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాను హన్మంతు నాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహాన్ని సందర్శించి, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం గృహ యజమాని ఆంజనేయులు, ఆయన కుటుంబ సభ్యులను శాలువాలతో సత్కరించి, నూతన గృహంలో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు, ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ సర్పంచులు, స్థానిక ప్రముఖులు, జర్నలిస్టులు చుక్క సుదర్శన్, రవిబాబు, మల్లేష్ గౌడ్ తదితరులు హాజరై ఆంజనేయులు కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో వెంకటాపురంలో సందడి నెలకొంది.



నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మీ నర్సింహులు





భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక పటాన్ చెరు

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

ఛట్ పూజ సందర్భంగా 50 వేల మంది ఉత్తర భారతీయులకు 10 లారీల చెరుకు పంపిణీ

పటాన్ చెరు, నవంబర్ 13(ప్రభాత ఉదయం):

భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా పటాన్చెరు నియోజకవర్గం నిలుస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఉత్తర భారతీయులు ప్రతి ఏటా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఛట్ పూజ పురస్కరించుకొని శుక్రవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని పటాన్ చెరు,ఇస్నాపూర్, పాశమైలారం, బొల్లారం, రామచంద్రాపురం, అమీన్ పూర్, గుమ్మడిదల, బొంత పల్లి, ఖాజీపల్లి, తదితర ప్రాంతాలలో నివసిస్తున్న 50 వేల మంది ఉత్తర భారతీయులకు 10 లారీల చెరుకును సొంత నిధులతో కొనుగోలు చేసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు ఉపాధి కోసం పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ పరిశ్రమలలో పనిచేస్తూ స్థానికంగా నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరి సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో సైతం తగు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. గత 20 సంవత్సరాలుగా పటాన్ చెరు సాకి చెరువు కట్ట పైన ఛట్ పూజ కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకటేష్, ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు చాలా అవసరం

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్,13(ప్రభాత ఉదయం):

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వినుత్నంగా నిర్వహించినటువంటి విక్టరీ ల్యాప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారు ప్రాంగణంలో క్రీడా పతాకాన్ని ఎగురవేసారు వివిధ విభాగాల నుండి గౌరవ వందనం స్వీకరించారు, విద్యార్థుల సర్వతోముఖ వికాసానికి క్రీడలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థి ప్రదేశించిన మన దేశ క్రీడాకారులైన మేజర్ ధ్యాన్‌చంద్, కపిల్ దేవ్ సచిన్ టెండూల్కర్ విరాట్ కోహ్లీ రోహిత్ శర్మ గంగోలి రాహుల్ ద్రవిడ్, బల్బీర్ సింగ్, అవనీ లేఖరా, సుమిత్ అంటిల్, సైనా నెహ్వాల్, పంకజ్ అద్వానీ, సానియా మీర్జా, సుశీల్ కుమార్, పి.టి.ఉష, మిల్కా సింగ్, విశ్వనాథన్ ఆనంద్, మేరీకోమ్, పాల్గొన్నారు. అదేవిధంగా వివిధ క్రీడల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.



దాతృత్వ స్ఫూర్తిని చాటిన గీతం బీ-స్కూల్ విద్యార్థులు

మియాపూర్ వివేకానంద సేవా సంఘం చిన్నారులతో ఆహ్లాదంగా బాలల దినోత్సవం

'జాయ్ ఆఫ్ గివింగ్' పేరిట ప్రత్యేక వేడుకలు

పటాన్‌చెరు , నవంబర్ 13 (ప్రభాత ఉదయం)

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని గీతం డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయం (హైదరాబాద్) స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎంబీఏ విద్యార్థులు శుక్రవారం వినూత్న రీతిలో వేడుకలు నిర్వహించి దాతృత్వ స్ఫూర్తిని చాటుకున్నారు. ప్రతి ఏటా నిర్వహించే 'జాయ్ ఆఫ్ గివింగ్' (ఇవ్వడంలోనే ఆనందం) కార్యక్రమంలో భాగంగా మియాపూర్‌లోని వివేకానంద సేవా సంఘం (చిన్నారులు, వృద్ధుల గృహం) నుండి స్వచ్ఛంద సేవకుల నేతృత్వంలో వచ్చిన 41 మంది చిన్నారులను గీతం ప్రాంగణానికి ఆహ్వానించారు. రోజంతా ఆ చిన్నారులతో కలిసి ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఎంబీఏ విద్యార్థులు సందడి చేశారు. తాము అనాథలం కాదని, తమకు అండగా ఎందరో ఉన్నారనే భరోసాను చిన్నారుల్లో కల్పిస్తూ వివిధ పోటీల్లో విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులను అందజేశారు. అనంతరం బాలలందరికీ స్వెట్టర్లు, టీ-షర్టులు, స్టేషనరీ సామగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులు, అధ్యాపకులు సైతం చిన్నారుల విద్యావసరాల కోసం తమ వంతు ఆర్థిక సహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో గీతం బీ-స్కూల్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఇంతటి మంచి సంప్రదాయాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్న విద్యార్థులను బృందం సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. నాయకత్వ లక్షణాల్లో 'కరుణ' ఎంతో కీలకమైనదని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. జీఎస్‌బీ అధ్యాపకులు డాక్టర్ నాగప్రియ, డాక్టర్ శ్రీకాంత్, విద్యార్థి నిర్వాహకులు శ్లోక, సుచితల సమన్వయంతో ఈ వేడుకలు విజయవంతంగా జరిగాయి. చిన్న చిన్న దయగల పనులు చిన్నారుల జీవితాల్లో శాశ్వతమైన చిరునవ్వులను నింపుతాయని ఈ కార్యక్రమం నిరూపించింది.



బస్సు ఛార్జీకే ఆటోలో దింపుతానని నమ్మించి

యువతిపై లైంగిక దాడికి యత్నం

గంటల వ్యవధిలోనే

ఆటో డ్రైవర్‌ను అరెస్టు చేసిన అమీన్ పూర్ పోలీసులు

పటాన్ చెరు, నవంబర్ 13 (ప్రభాత ఉదయం):



బస్సు టికెట్ ధరకే గమ్యస్థానానికి చేరుస్తానని నమ్మబలికి, ఓ యువతిని ఏకాంత ప్రదేశానికి తీసుకెళ్లి లైంగిక దాడికి ప్రయత్నించిన ఆటో డ్రైవర్‌ను అమీన్ పూర్ పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేశారు. ఘటన జరిగిన కొన్ని గంటల్లోనే నిందితుడిని అదుపులోకి తీసుకుని, నేరానికి ఉపయోగించిన ఆటోను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం గురువారం (నవంబర్ 12) సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో బాధితురాలు మేడ్చల్ వెళ్లేందుకు పటాన్ చెరు బస్ స్టాప్ వద్ద వేచి ఉంది. ఆ సమయంలో అక్కడికి వచ్చిన గుర్తుతెలియని ఆటో డ్రైవర్, బస్సు ఛార్జీకే మేడ్చల్‌లో దింపుతానని ఆమెను నమ్మించాడు. అతని మాటలు నమ్మి ఆటో ఎక్కిన బాధితురాలిని, నిందితుడు ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు మీదుగా లోపలి మార్గంలోకి మళ్లించాడు. బొమ్మనకుంట, జానకంపేట గ్రామాల మధ్య బొమ్మనకుంట శివారులోని ఓ నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి ఆటోను నిలిపాడు. అక్కడున్న పాడుబడిన రేకుల షెడ్డులోకి ఆమెను బలవంతంగా లాక్కెళ్లి లైంగిక దాడికి యత్నించాడు. బాధితురాలు ప్రతిఘటించడంతో నిందితుడు ఆమె మెడలోని చున్నీని గట్టిగా బిగించి చంపుతానని బెదిరించాడు. అయినప్పటికీ ధైర్యం కోల్పోని బాధితురాలు గట్టిగా కేకలు వేస్తూ అతడిని తోసేసి బయటకు పరుగెత్తింది. అదే సమయంలో అటుగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను చూసి సాయం కోరింది. వారిలో ఒకరు నిందితుడిని పట్టుకునేందుకు ప్రయత్నించగా, అతడు తన ఆటోను వేగంగా నడుపుకుంటూ పరారయ్యాడు. ఈ క్రమంలో బాధితురాలి సెల్‌ఫోన్, లగేజ్ బ్యాగ్ ఆటోలోనే ఉండిపోయాయి. అనంతరం ఆ ఇద్దరు యువకులు బాధితురాలిని సురక్షితంగా అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అమీన్‌పూర్ ఇన్స్పెక్టర్ మందాడి ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బీఎన్ఎస్ సెక్షన్లు 127(2), 74, 64(1), 109 ఆర్/డబ్ల్యు 62 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. సాంకేతిక ఆధారాలతో నిందితుడిని కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం ఎస్టీ కాలనీకి చెందిన సంపంగి నర్సింలు (28) గా గుర్తించారు. ప్రస్తుతం అమీన్‌పూర్ మండలం గండిగూడెంలో నివాసముంటూ ఆటో నడుపుతున్న అతడిని శుక్రవారం తెల్లవారుజామున 12:40 గంటలకు అమీన్‌పూర్ పరిధిలో అరెస్టు చేశారు. నిందితుడి నుంచి నేరానికి ఉపయోగించిన ఆటోను (టిజి17టి0215) స్వాధీనం చేసుకుని, రిమాండ్ నిమిత్తం సంగారెడ్డి కోర్టులో హాజరుపరిచారు.



ముత్తంగి డివిజన్ సమగ్ర అభివృద్ధికి భారీగా నిధులు

రూ.1.83 కోట్లతో సీసీ రోడ్లు, ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

పటాన్ చెరు, నవంబర్ 13(ప్రభాత ఉదయం):

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ముత్తంగి డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా విధులు కేటాయిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ముత్తంగి డివిజన్ కేంద్రంలోని మధురానగర్, గాయత్రి కాలనీలలో రూ.1.70 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు, ఘనపూర్ గ్రామంలో రూ.13 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న వార్డు కార్యాలయ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్తంగి డివిజన్ పరిధిలోని కాలనీలు, వార్డులలో ప్రజల అవసరాలకు అనుగుణంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

చట్ పూజ సందర్భంగా చెరుకు పంపిణీ

ఉత్తర భారతీయులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే పవిత్ర చట్ పూజ పండుగను పురస్కరించుకొని ముత్తంగి డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో..స్థానిక ఉత్తర భారతీయులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తన సొంత నిధులతో కొనుగోలు చేసిన చెరుకును పంపిణీ చేశారు. పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అన్ని ప్రాంతాలు, వర్గాల ప్రజలు సోదరభావంతో పండుగలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కుమార్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, కాశీరెడ్డి, మాజీ సర్పంచ్ ఉపేందర్, మాజీ వైస్ ఎంపీపీ ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేరాజ్ ఖాన్, రామకృష్ణ, డీఈ కృష్ణవేణి పాల్గొన్నారు.



ఈ నెల 17న ఉద్యోగుల సామూహిక సెలవులు..

కలెక్టరేట్ వద్ద ధర్మదీక్ష

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 13:

సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాలని పశు సంవర్ధక శాఖ ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం గద్వాల జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో జిల్లా వెటర్నరీ అధికారి డాక్టర్ వెంకటనారాయణకు ఉద్యోగులు సామూహిక సెలవుల పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఓపీఎస్‌ను అమలు చేయాలని కోరారు. హామీ ఇచ్చి మూడేళ్లు పూర్తవుతున్నా అమలు చేయకపోవడంపై నిరసన వ్యక్తం చేశారు. టీఎస్‌సీపీఎస్ఈయూ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈ నెల 17న సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు సామూహిక సెలవులు పెట్టి ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించే ధర్మదీక్షకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ జిల్లా మహిళా కార్యదర్శి ఉమాదేవి, డాక్టర్ యామిని సాయి, డాక్టర్ గీత, భీమన్న, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

అధికార అండతో అక్రమ షెడ్ల దందా

బోడుప్పల్ సర్కిల్ పరిధిలో రోజురోజుకు పెరుగుతున్న అక్రమ నిర్మాణాలు

మాజీ కార్పొరేటర్లు, వారి తనయుల అండదండలతోనే దందా అని ఆరోపణలు

"అంతా మేమే చూసుకుంటాం" అంటూ నిర్మాణదారులకు భరోసా

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తక్షణమే స్పందించాలని స్థానికుల డిమాండ్



బోడుప్పల్ , నవంబర్13, (ప్రభాత ఉదయం)

బోడుప్పల్ సర్కిల్,మేడిపల్లి డివిజన్ పరిధిలో అక్రమ షెడ్ల నిర్మాణాలు రోజురోజుకు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతున్నాయి. మున్సిపల్ అధికారులకు వచ్చిన సెలవు రోజులను ఆసరాగా చేసుకుని,ఎటువంటి అనుమతులు లేకుండానే భారీ స్థాయిలో షెడ్లను నిర్మిస్తున్నారు.

మాజీ కార్పొరేటర్లు,వారి తనయుల అండదండలతోనే.?

బోడుప్పల్ సర్కిల్ వ్యాప్తంగా సాగుతున్న ఈ అక్రమ నిర్మాణాల వెనుక కొందరు మాజీ కార్పొరేటర్లు,వారి తనయుల హస్తం ఉన్నట్లు స్థానికంగా బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా గ్రానైట్ వ్యాపారాలు, ఇతర వాణిజ్య అవసరాల కోసం నిర్మిస్తున్న ఈ షెడ్ల యజమానుల నుండి పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. "అధికారుల నుండి ఎలాంటి ఇబ్బందులు రాకుండా అంతా మేమే చూసుకుంటాం" అంటూ మాజీ కార్పొరేటర్ల తనయులు నిర్మాణదారులకు పూర్తి స్థాయిలో అభయం ఇస్తుండటం తో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు.

మల్కాజ్గిరి కమిషనర్ దృష్టి సారించాలి:

ఒకవైపు అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నా, స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై తీవ్ర విమర్శలువ్యక్తమవుతున్నాయి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.ఇప్పటికైన మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఈ వ్యవహారంపై తక్షణమే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.బోడుప్పల్ సర్కిల్ పరిధిలో వెలిసిన అక్రమ షెడ్లపై సమగ్ర విచారణ జరిపించి,వాటిని కూల్చివేయడం తో పాటు అక్రమాలకు సహకరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

గద్వాల జిల్లాలో సీఎంఆర్ అవినీతి అక్రమాలపై సీఎం వెంటనే స్పందించాలి!

ప్రభుత్వ ధాన్యాన్ని దోచుకుంటున్న రైస్ మిల్లర్లు -- అండగా బడా ప్రజాప్రతినిధులు, చోద్యం చూస్తున్న జిల్లా అధికారులు!

గద్వాల జిల్లా ప్రతినిధి,
నవంబర్ 13(ప్రభాత ఉదయం)



సీఎంఆర్ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి మిల్లులను సీజ్ చేయాలి -- సీపీఐ జిల్లా కార్యదర్శి బి. ఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం గద్వాలలోని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి. ఆంజనేయులు మాట్లాడుతూ... జోగులాంబ గద్వాల జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) పేరుతో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, ప్రభుత్వ ధాన్యం దోపిడీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.రైతులు పండించిన వడ్లను ప్రభుత్వం పేద ప్రజలకు అందించాల్సిన సన్న బియ్యాన్ని పక్కదారి పట్టించి, దొడ్డు బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి, అందులో నూకలు కలిపి నాసిరకం బియ్యంగా మార్చి ప్రభుత్వ గోదాములకు తరలిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. చివరకు అదే నాసిరకం బియ్యాన్ని రేషన్ పీడీఎస్ ద్వారా పేద ప్రజలకు పంపిణీ చేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నడిగడ్డ ప్రాంతంలో రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యం ప్రభుత్వము రైస్ మిల్లర్లకు అప్పచెప్పేతే వాటిని తిరిగి రైస్మిల్లర్లు ప్రభుత్వానికి బియ్యాన్ని అప్పజెప్పక పోవడం దీంట్లో వందల కోట్ల రూపాయలు అవినీతి జరిగినట్లు ఆరోపణలు వేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి మిర్రర్ల యజమాలపై చర్యలు తీసుకుంటూనే ప్రభుత్వానికి రావాల్సిన ధాన్యాన్ని రాబట్టాలని వారు డిమాండ్ చేశారు .గత ఆరు సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం నుంచి కొనసాగుతున్న ఈ ధాన్యం దోపిడీ, అక్రమాలు నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ ఆగకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ ధాన్యాన్ని కొల్లగొడుతున్న కొందరు రైస్ మిల్లర్లు, వారికి అండగా ఉంటున్న బడా ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకోకుండా జిల్లా అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు.ప్రభుత్వ ధాన్యం, ప్రజాధనాన్ని దోచుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సీఎంఆర్ లావాదేవీలు, మిల్లుల నిల్వలు, గోదాములకు సరఫరా చేసిన బియ్యంపై ఉన్నతస్థాయి సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడిన మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, సంబంధిత రైస్ మిల్లులను సీజ్ చేయాలని కోరారు.ఈ మీడియా సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రంగన్న, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆశన్న, కృష్ణ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు ప్రవీణ్, వెంకటేష్, రామాంజనేయులు పాల్గొన్నారు.

జాంపల్లి మండల పరిషత్ పాఠశాలలో

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు..

జోగుళాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 13(ప్రభాత ఉదయం):

ధరూర్ మండల పరిధిలోని జాంపల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. రేవతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పి. రేవతి మాట్లాడుతూ పిల్లలంటే నెహ్రూకు ఎంతో ప్రేమ అని,బాలలే దేశ భవిష్యత్తు అని పేర్కొన్నారు.ప్రతి విద్యార్థి క్రమశిక్షణ,పట్టుదలతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మార్లబీడ్ హైస్కూల్ హెచ్ఎం విజయశివ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు..





ధాన్యం కొనుగోలులో రైతులకు అన్యాయం:ఎమ్మెల్యే గంగుల

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్,13(ప్రభాత ఉదయం):

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కోరారు. బహిరంగ మార్కెట్‌లో క్వింటాల్ ధాన్యానికి రూ.3,100 వరకు ధర లభిస్తుంటే, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రూ.2,900 మాత్రమే చెల్లిస్తే రైతులు అక్కడికి ఎందుకు వస్తారని ప్రశ్నించారు. ప్రైవేటు వ్యాపారులు ఎక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేస్తుంటే ప్రభుత్వ కేంద్రాలకు రైతులు రావడం సహజంగానే తగ్గుతుందని, బహిరంగ మార్కెట్ ధరకు సమానంగా ప్రభుత్వం కొనుగోలు ధర కల్పిస్తేనే రైతులు ప్రభుత్వ కేంద్రాల వైపు మొగ్గు చూపుతారని స్పష్టం చేశారు. శుక్రవారం కరీంనగర్ రూరల్ మండలంలోని చామన్‌పల్లి, చర్లబూత్కూర్, ముగ్ధంపూర్ గ్రామాల్లో ఐకేపీ, సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలపై రైతులకు నమ్మకం కలిగించేలా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుత పరిస్థితుల్లో ఈసారి ప్రభుత్వ కేంద్రాలకు కేవలం 25 నుంచి 30 శాతం ధాన్యం మాత్రమే వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే కొనుగోళ్లలో కీలకమని, మార్కెట్ ధరకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే రైతులకు నష్టం జరిగే ప్రమాదం ఉందని గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.



హామీలకే పరిమితమైన కాంగ్రెస్ పాలన

మంచిర్యాల, నవంబర్ 13(ప్రభాత ఉదయం):

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు , శుక్రవారం మందమర్రి బీఎంఎస్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గంలో 40 వేల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు, డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, తోళ్ల పరిశ్రమతో పాటు స్థానిక సమస్యలు కూడా పరిష్కారం కావడం లేదని ఆరోపించారు, ఓట్ల తొలగింపుపై ఆధారాలు లేకుండా దుష్ప్రచారం చేయడం తగదన్నారు, ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు, ఈ సమావేశంలో బీజేపీ నాయకులు దీక్షితులు, సంజీవరావు, వైద్యం శ్రీధర్, మల్యాల రాయమల్లు, శనిగారపు శ్రీనివాస్, బొర్ల భూపతి, జక్కుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాకవి కాళోజీ ఆశయాలు

నేటి తరానికి స్ఫూర్తిదాయకం

ప్రిన్సిపాల్ డా. మధుసూదన్‌రెడ్డి

పాలమూరు యూనివర్సిటీ పీజీ కళాశాలలో కాళోజీ నారాయణరావు వర్ధంతి వేడుకలు

మహబూబ్‌నగర్, నవంబర్ 13(ప్రభాత ఉదయం)

ప్రజాకవి కాళోజీ నారాయణరావు రచనలు, ఆయన సాహిత్యం, సమాజం పట్ల ఆయనకున్న నిబద్ధత నేటి తరానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పాలమూరు యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. మధుసూదన్‌రెడ్డి అన్నారు. ప్రజాకవి కాళోజీ నారాయణరావు వర్ధంతిని పురస్కరించుకొని మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీ పీజీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. డి. మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ.. కాళోజీ నారాయణరావు ప్రజల సమస్యలను, సామాజిక పరిస్థితులను తన రచనల ద్వారా బలంగా వినిపించిన గొప్ప ప్రజాకవిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆయన కలం ఎప్పుడూ ప్రజల పక్షాన నిలిచిందని, సమాజంలో నెలకొన్న అన్యాయాలు, అక్రమాలు, అసమానతలను తన రచనల ద్వారా ప్రశ్నించారని కొనియాడారు."ఒక సిరాచుక్క లక్ష మెదళ్లకు కదలిక" అనే కాళోజీ మాటలను ప్రస్తావిస్తూ.. అక్షరానికి, సాహిత్యానికి సమాజాన్ని చైతన్యపరిచే శక్తి ఉందని తెలిపారు. ఒక మంచి ఆలోచన, ఒక స్ఫూర్తిదాయకమైన రచన లక్షలాది మందిలో మార్పునకు కారణమవుతుందని వివరించారు. కాళోజీ తన జీవితాంతం ప్రజల గొంతుకగా నిలిచి, తన సాహిత్యం ద్వారా ప్రజల్లో చైతన్యం నింపారని అన్నారు. నేటి యువత కాళోజీ సాహిత్యాన్ని చదవడంతో పాటు ఆయన ఆశయాలు, సామాజిక స్పృహ, ప్రజాస్వామ్య విలువలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలని, అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యం, ప్రజల పట్ల సేవాభావం అలవర్చుకోవాలని పేర్కొన్నారు. అనంతరం కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సాహిత్య సేవలను, ప్రజా ఉద్యమాల్లో పోషించిన పాత్రను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో డా. నాగం కుమారస్వామి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ప్రజాకవి కాళోజీకి ఘనంగా నివాళులర్పించారు.



నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాజేంద్రనగర్, నవంబరు 13 (ప్రభాత ఉదయం)

మైలార్దేవుపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తుల నేపథ్యంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందనిఇ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీరు శ్రీనివాస్ ఓ ప్రకటన లో తెలిపారు. మైలార్దేవుపల్లి, బృందావన్ కాలనీ విద్యుత్ పీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మద్యాహ్నం 3 గంటల వరకు కరెంటు సరఫరా లో అంతరాయం ఉంటుం దన్నారు. దీంతో మొఘల్స్ కాలనీ, మైలార్దేవుపల్లి బస్తీ, బృందావన్ కాలనీ, టాటా నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు అంతరాయానికి సహకరించాలన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608